# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 159

VEKUVA SAMAYAM TELUGU DAILY

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శుక్రవారం 03 జూలై 2026








**ప్రస్తుతం భారత్‌లో ఉన్న పోటీ పరీక్షల తీరుతెన్నులపై విమర్శలు పెరుగుతున్నాయి. పేపర్ లీకేజీ ఉదంతాలు, విపరీత పోటీతో విద్యార్థులపై ఒత్తిడి, కోచింగ్ సెంటర్ల నిర్వాకాల నేపథ్యంలో పోటీ పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు జరగాలన్న డిమాండ్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెడికల్, ఇంజనీరింగ్ అడ్మిషన్లకు పోటీ పరీక్షల ర్యాంకుతో పాటు బోర్డు ఎగ్జామ్ మార్కులను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వ వర్గాలు పరిశీలిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.**

**సమయం ప్రతినిధి:** అడ్మిషన్ల సమయంలో బోర్డు ఎగ్జామ్ మార్కులకు ఏకంగా 50 శాతం వెయిటేజీ ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. బోర్డు ఎగ్జామ్ మార్కులకు 50 శాతం వెయిటేజీతో పాటు, పాఠశాల సిలబస్‌కు దగ్గరగా పోటీ పరీక్షల సిలబస్ కూర్పు వంటివి పరిశీలనలో ఉన్నాయి. కోచింగ్ సెంటర్లపై విద్యార్థులు ఆధారపడాల్సిన పరిస్థితిని తొలగించేలా ఈ ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. చివరకు ఆన్ డిమాండ్ కంటప్యూటర్ బేస్డ్ టెస్టుల దిశగా చర్చలు జరుగుతున్నాయి' అని సంబంధిత వర్గాలు తెలిపినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం పోటీ పరీక్షల్లో విద్యార్థుల మార్కుల ఆధారంగా మెడికల్, ఇంజినీరింగ్ కోర్సుల్లో సీట్ల కేటాయింపు జరుగుతోంది. బోర్డు పరీక్షల్లో నిర్ణీత క్వాలిఫయ్యింగ్ మార్కులు సాధించిన వారు అడ్మిషన్లకు అర్హులు. ఇక కోచింగ్ సెంటర్ల ప్రాబల్యం, డమ్మీ స్కూల్స్ సమస్యను పరిష్కరించేందుకు గతేడాది విద్యాశాఖ ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటైంది. బోర్డు ఎగ్జామ్స్ వెయిటేజీ అంశాన్ని ఈ కమిటీ పరిశీలిస్తోందని సమాచారం. మరికొన్ని వారాల్లో ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.




**వచ్చే ఏడాది ఎన్నికలకు సిద్ధం అవుతున్న పంజాబ్ కాంగ్రెస్ ఈ దిశగా కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల కమిటీల బాధ్యతలను పలువురు నేతలకు అప్పగించింది. అయితే, సీనియర్ నేత, ఎంపీ మనీశ్ తివారీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోవడం రాష్ట్రంలో చర్చకు దారి తీసింది. ఈ విషయంపై మనీశ్ తివారీ ఎక్స్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'అసలు నైపుణ్యాలు ఉండటమే ఒక పెద్ద తప్పు లాగా ఉంది. జనాల అభద్రతా భావాలను తొలగించే మార్గం నాకు తెలిసుంటే బాగుండేది.**

**సమయం ప్రతినిధి:** కాంగ్రెస్ నాకు గత 45 ఏళ్లల్లో ఎన్నో అవకాశాలు ఇచ్చింది. నేనూ నా జీవితాన్ని పార్టీకి అంకితం చేశాను. కానీ జీవితంలో ఏది రాసిపెట్టి ఉందో అదే జరుగుతుంది' అని ఆయన ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అయితే, మనీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న చండీగఢ్ రాష్ట్రం పరిధిలోకి రాకపోవడంతో ఆయనకు ఎన్నికల బృందంలో చోటు దక్కలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తివారీ గతంలో లూథియానా, ఆనంద్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ప్రాతినిధ్యం వహించారు. ఇక గురువారం కాంగ్రెస్ పలు ఎన్నికల కమిటీలకు ఛైర్‌పర్సన్‌లను ప్రకటించింది. ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్స్‌ను కూడా నియమించింది. తివారీకి మాత్రం ఎలాంటి ఎన్నికల బాధ్యతలు దక్కలేదు. ఇక, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా అమరీందర్ సింగ్‌ను కొనసాగించడంపై చరణజీత్ సింగ్ ఛన్నీ వంటి సీనియర్ నేతలు పలువురు అసంతృప్తితో ఉన్నట్టు కూడా తెలుస్తోంది. ఈసారి ఎన్నికల ప్రచార కమిటీకి చరణ్‌జీత్ సింగ్ ఛన్నీ నేతృత్వం వహిస్తున్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ కోఆర్డినేషన్ కమిటీకి విజయ్ ఇందర్ సింఘ్లా నాయకత్వం వహిస్తున్నారు.




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరోసారి శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద మూడో విడత నిధులను విడుదల చేసింది. 3 నుంచి 4 ఎకరాల భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్లను జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 6.39 లక్షల మంది రైతులు లబ్ధి పొందగా, ఇప్పటివరకు మొత్తం 61.35 లక్షల మంది రైతులకు రూ.5,402.37 కోట్ల రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం అందించినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, సాగు ఖర్చులను తగ్గించడం, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే రైతు భరోసా పథకం ప్రధాన ఉద్దేశమని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమాన్నిప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతోందని మంత్రి తుమ్మల అన్నారు.

## దేవరకద్రలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవం



**(సమయం ప్రతినిధి దేవరకద్ర) :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి – కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభత్సవంలో జిల్లా జడ్జి , కలెక్టర్, ఎస్పీతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి (GMR) పాల్గొన్నారు ఈ సందర్భంగా కోర్ట్ ను, హైకోర్ట్ జడ్జ్ లు వర్చువల్ గా ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో భాగంగా దేవరకద్ర లో కోర్టు ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (GMR) కి అభినందనలు తెలియజేసి, సన్మానించిన జిల్లా జడ్జ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్
### దేవరకద్ర మండలం గురుకొండ గ్రామంలో ఆకస్మిక తనిఖీ



**మహబూబ్‌నగర్, జూలై 2 (సమయం ప్రతినిధి):** దేవరకద్ర మండలంలోని గురుకొండ గ్రామంలో ఖుష్బూ గుప్తా గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో గుంత ఎంత లోతుగా తవ్వుతున్నారో, ఒక్కో కార్మికుడు రోజుకు ఎన్ని గుంతలు తవ్వుతున్నారో, క్రమం తప్పకుండా పని లభిస్తోందా అనే అంశాలపై ఆరా తీశారు. అలాగే కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో దేవరకద్ర ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ (సమయం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలతో పాటు ఉపాధ్యాయ సిబ్బందికీ అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిశ్చయించింది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 430 ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లోకి వచ్చింది.




# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
## మిడ్జిల్‌లో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం

**మహబూబ్‌నగర్, జూలై 2 (సమయం ప్రతినిధి):** జూలై 4న రేవంత్ రెడ్డి మిడ్జిల్ మండలంలో నిర్వహించనున్న పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ, విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖ చేపట్టాల్సిన బాధ్యతలను అదనపు కలెక్టర్ వివరించారు. ఆర్ అండ్ బి అధికారులు హెలిప్యాడ్ నిర్మాణం, సభా ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రెవెన్యూ శాఖ అధికారులు వేదిక, గ్యాలరీలు, వీఐపీ ప్రవేశ మార్గాలు, ప్రజల రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ విగ్రహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పంచాయతీ శాఖ సభా ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు గ్రీన్‌రూములు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణను సమర్థంగా చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ సభా ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు సభకు హాజరయ్యే ప్రజల రవాణాకు తగిన సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎ. శ్రీనివాసులు, ఆర్డీఓ నవీన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మనసు మైమరిపించే మధుర మామిడి

కరుణామయుడు అయిన భగవంతుడు కనికరం లేని వేసవి కాలాన్ని ఎందుకు సృష్టించాడు? ఇదొక చిక్కు ప్రశ్న. నాకు తెలిసిన ఒకే ఒక్క సమాధానం : మామిడి పండు. ఈ పండ్లను మధురమూ, రసప్లావితమూ చేసేందుకు భగవంతుడు ఈ లోకం పైకి వేడిని వర్షించాడు. ప్రస్తుత రాజకీయ సందిగ్ధావస్థకు సమాధానం కూడా మామిడి పండ్లే సుమా! బంగాళాఖాతం నుంచి అరేబియా సముద్రం దాకా దేశవ్యాప్తంగా ప్రబలంగా వీస్తున్న రాజకీయ చండమారుతాల ఉధృతిని తట్టుకునేందుకు ఏమి చేయాలి? మధుర మామిడి పండ్లు ఆస్వాదించడమే కాదూ? మీకు వీలైతే ఆ ఫలరాజాల గురించి కూడా చదవండి.
గత వారాంతంలో నేను అదే చేశాను. నా స్నేహితుడు ఫాహీమ్ ఖాన్ తోట నుంచి నేరుగా పంపిన మధురాతి మధురమైన మామిడి పండ్లను ఆబగా ఆస్వాదించాను. నా మరో స్నేహితుడు సోపాన్ జోషి అద్భుత రచన 'మాంగిఫెరా ఇండికా: ఎ బయోగ్రఫీ ఆఫ్ మ్యాంగో' విశేష ఆసక్తితో చదివాను. 'ఇంగ్లీష్ వారికి వాతావరణం ఎలాగో భారతీయులకు మామిడి పండ్లు అలాంటివి' అని జోషి నొక్కి చెప్పారు. ఆయన ఇంకా ఇలా రాశారు: 'ఆ మధుర ఫలం గురించి మనం ఎంత ఎక్కువగా మాట్లాడితే అది అంత ఎక్కువగా మనకు దర్పణం అవుతుంది. జనులు మామిడి పండు గురించి మాట్లాడినప్పుడు అంతిమంగా తమ వ్యక్తిగత మూలాలను, అభిరుచులను, ప్రాంతీయ వారసత్వాన్ని వెల్లడిస్తారు. మన మామిడి పండ్లు మనలను నిర్వచిస్తాయి'. సరే మామిడి పండ్ల విషయంలో నా పక్షపాతాల గురించి కూడా మనసు విప్పుతాను. నేను పుట్టిన హర్యానా ప్రాంతమూ, నేను పెరిగిన రాజస్థాన్ ప్రాంతమూ మామిడి పండ్లకు ప్రసిద్ధమైనవి కావు. కనుక మామిళ్లలో ఉత్తమమైనవి ఏవి అనే విషయమై చర్చలో నన్ను నేను తటస్థ తీర్పరిగా భావించుకుంటున్నాను. అల్ఫోన్సో మామిడి పండు రుచిలో పరిపూర్ణమైనది కానప్పటికీ అధికధర పొందుతున్నదని నేను విశ్వసిస్తున్నాను. ఆ ప్రకారం చూస్తే, అఖిల భారత అల్ఫోన్సో వ్యతిరేక సంఘానికి నేను జీవితకాల అధ్యక్షుడిని. రెండో సభ్యుడు చేరిక కోసం ఇంకా నిరీక్షిస్తున్నాను. సఫైదా మామిడి పండు వీధి చివర ఉండే పండ్లరసాల దుకాణాలలో వినియోగం కోసం పుట్టిందని నా అభిప్రాయం. దశేరీ మామిడి పండు లతామంగేష్కర్ మధురగానంలా సుమధురమైనది. ఆ గానమూ, ఈ రసాలమూ మనకు సంపూర్ణ సంతృప్తినిస్తాయి. లంగ్డా రుచి గీతాదత్ గానం వలే శ్రేష్ఠమైనది, ఉల్లాసాన్నిచ్చేది, సందేహం లేదు. చౌసాకు సాటివచ్చే మామిడి పండు మరేదీ లేదు. చౌసా మాధుర్యాన్ని వర్ణించేందుకు ఎటువంటి ఉపమ అవసరం లేదు. ఆ పేరే దివ్యమైనది. నా స్నేహితుడు పంపిన మధుర ఫలాలను ఆస్వాదిస్తూ ఆయా మామిడి పండ్ల గురించి పునరాలోచించడం ప్రారంభించాను. ఇంతకు ముందు గులాబ్ జామ్‌ను నేను ఎందుకు రుచి చూడలేదని నాలో నేను ఆశ్చర్యపోయాను. మామిళ్ల గురించిన ఈ చర్చని హఠాత్తుగా మిఠాయిల వైపు మార్చుతున్నానని మీరు పొరపడకండి. నేను మామిళ్లలో రకాల గురించే మాట్లాడుతున్నాను. ఏటా మూడు నెలల పాటు మే 18 నుంచి ఆగస్టు 15 దాకా నా ఆలోచనలన్నీ వాటిచుట్టూనే తిరుగుతూంటాయి. నిర్దిష్ట తేదీలను ఎందుకు చెప్పానని మీరు తెలుసుకోవాలనుకుంటున్నారా? మా మొదటి బిడ్డ తల్లి గర్భంలో ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు జెస్టేషనల్ డయాబెటిస్ కారణంగా మామిడి పండ్లను తినడం నిలిపివేశాము. కఠినమైన ఆహార నియమమది. ప్రసవం తరువాత ఆ ఆహార నియమాల నుంచి విముక్తి లభించింది. ఆ ఆనందాన్ని మామిడి పండ్ల విందుతో వేడుక చేసుకున్నాం ఆ వేడుక ఆచారం క్రమంగా ఏటా జరిగే సంప్రదాయంగా పరిణమించింది. సరే, మళ్లీ గులాబ్ జామున్ విషయానికి వస్తాను. అది ఒక చిన్న, ఆకుపచ్చని వర్ణంలో ఉండే మామిడి పండు. లంగ్డా అని పొరపడేందుకు అవకాశమూ ఉన్నది. రుచి, రూపంలో దానికంటే మిన్న అయినది, సందేహం లేదు. దానిపై మీరు చాకును ఉపయోగించనవసరం లేదు. తోలు తీసేసి నోట్లో పెట్టుకుని జుర్రుకోవచ్చు. ఐదు శతాబ్దాల క్రితం మొగల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ తన ఆత్మకథలో గులాబ్ జామున్ ఆస్వాదించడం గురించి అలానే రాశాడు. ఢిల్లీకి సమీపంలోనే గులాబ్ జామున్ మామిళ్లను ఇచ్చే మామిడి తోటలు ఉన్నాయి.. షాజహాన్ చక్రవర్తికి విశ్వసనీయుడు అయిన అధికారి ఒకరు మీరట్‌కు సమీపంలో స్థిరపడిన షాజహాన్ పూర్ మొదలైన 16 గ్రామాల్లో ఈ మామిడి పండ్లు లభిస్తాయి. ఢిల్లీకి సమీపంలో ఉన్నప్పటికీ అవి ఢిల్లీలోని మామిడి పండ్ల విపణిలో లభించవు. గులాబ్ జామున్ రైతులు కుటుంబ వినియోగం కోసమే వాటిని పెంచుతారని ఫాహీమ్ ఖాన్ చెప్పాడు. రటౌల్ అనే మరో మధుర మామిడి కూడా ఢిల్లీ సమీప గ్రామాల్లో పెరుగుతుంది. అయితే ఢిల్లీ దుకాణాలలో అది లభ్యంకాదు. బిహార్ నుంచి, ఆ మాటకొస్తే మామిడి పండ్లను కాపుకాయించే మరే రాష్ట్రం నుంచి వచ్చిన స్నేహితుడినైనా అడగండి, బైజు అనే మామిడి పండు గురించి తమ బాల్య స్మృతులను ఏకరవుపెడతారు. ఇప్పుడు ఆ ఫలం తమకు ఎక్కడా లభ్యం కావడం లేదని కూడా చెప్పుతారు. మా కుటుంబానికి సంబంధించి కూడా ఒక ఆసక్తికరమైన విషయాన్ని తెలియచేస్తాను. మా అమ్మగారు తన బాల్యాన్ని అలహాబాద్‌లో మామిడి పళ్ల మధ్యనే గడిపారు. వివాహానంతరం మా నాన్నతో కలిసి ఆమె మళ్ళీ అలహాబాద్‌కు వెళ్లినప్పుడు బంధువులు తరిగిన మామిడిపళ్ళ ముక్కలను ఒక ప్లేట్‌లో పెట్టి ఇచ్చారట. మా అమ్మకు ఒక్కసారిగా ఆనందం, ఆశ్చర్యం కలిగాయి. కానీ, ఆ ముక్కలను ఎలా తినాలో ఆమెకు తెలియలేదు. దీన్నిబట్టి మామిడిపండ్లతో మన సంబంధంలో ఎటువంటి మార్పులు సంభవించాయో విశదమవుతుంది. మామిడి పండ్ల గాథలో చాలా మార్పులు సంభవించాయి. రసాల కంటే ముక్కలుగా కోసుకుని తినే కాయలకు ప్రాధాన్యం పెరిగింది. అలాగే చాలాకాలం నిల్వ ఉండేకాయలకు ప్రాధాన్యం పెరిగింది. రుచి కంటే రూపం ఎక్కువైపోయింది. రైతుల కంటే వ్యాపారుల మాటకే మన్నన లభించడం ఆరంభమయింది. ఆధునిక మార్కెట్లు ఉత్పత్తిని, వినియోగదారులను ఎలా మార్చివేశాయన్న దానికి మామిడిపండ్ల గాథే సరైన తార్కాణం. జోషి తన పుస్తక రచనకు లోతైన, విస్తృత పరిశోధన చేశారు. దేశవ్యాప్తంగా మామిడి తోటల సాగుదారులు, మామిడి పండ్ల విక్రయదారులు, ఆ మధుర ఫలాలను ఆస్వాదించేవారు వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలతో మామిడి గాథను జోషి అందంగా హృద్యంగా రాశారు. ఆయన కేవలం లక్నో, బెనారస్ కొంకణ్‌కే కాకుండా దేశవ్యాప్తంగా పర్యటించారు. అన్ని ప్రాంతాల మామిడి పండ్ల రుచిని తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల మామిడి పండ్ల సంస్కృతిని తెలుసుకున్నారు. ఈ అనుభవాలు అన్నీ ఆయన పుస్తకంలో ప్రస్ఫుటమయ్యాయి. మీరూ ఆయనతో పాటు ఆయా ప్రాంతాలతో మమేకమవుతారు. జోషీ ప్రయాణాలన్నీ ఫలప్రదమైనవి కావు. నాకు ప్రియాతి ప్రియమైన చౌసా మామిడి మూలాలు ఏమిటో స్పష్టం కాలేదు. అయితే జోషి ప్రతి ప్రయాణమూ ఒక ఆసక్తికరమైన విశేషాన్ని వెల్లడించింది. ప్రాచీన, ఆధునిక చరిత్ర నుంచి మామిడి పంటకు సంబంధించిన విశేషాలను వివరించారు. మహాత్మాగాంధీ మామిడి పండు 'శాపగ్రస్థ ఫలం' అని ఎందుకు అన్నారో, జైలులో ఉన్న డాక్టర్ రామ్‌మనోహర్ లోహియాకు జవహర్ లాల్ నెహ్రూ మామిడి పండ్లను పంపించడం ఆయనకు, సర్దార్ పటేల్‌కు మధ్య వాగ్వివాదానికి కారణమయిందని జోషీ తెలిపారు. వివిధ వైజ్ఞానిక పరిశోధనాశాలలు, జన్యు, పర్యావరణ, వ్యవసాయశాస్త్ర క్షేత్రాలలో ప్రముఖులైన శాస్త్రవేత్తల గురించి కూడా ఆయన రాశారు. కిరాణా వ్యాపారులు, మధ్య దళారులు, ఎగుమతిదారులతో మాట్లాడి మామిడి పండ్ల ఆర్థిక సత్యాలను వెల్లడించారు. ప్రపంచ మామిడి పండ్ల ఉత్పత్తిలో సగం మన దేశంలోనే జరుగుతోంది. నాణ్యత చూస్తే అద్వితీయమైనది. అయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్‌లో మన మామిడి పండ్లకు సముచిత ప్రాధాన్యం ఎందుకు లభించడం లేదో జోషి వివరించారు. మన సువిశాల దేశంలోని అన్ని ప్రాంతాలలో లభ్యమయ్యే మామిడి పండ్ల గురించి విపులంగా తెలియజేసిన జోషి పుస్తకం నా లాంటి మూర్ఖపు మామిడి జాతీయవాదులకు కనువిప్పు కలిగించేది. మతోన్మాదం, దౌర్జన్యవాదం బుసలు కొడుతున్న ఈ రాజకీయ వేసవిలో జోషి పుస్తకాన్ని చదవడం ఆలోచింప చేసే, ఉపశమనం కలిగించే పఠనానుభవమే.

# విద్యాశాఖలో ప్రతి అంశంలో వంద శాతం ప్రగతి సాధించాలి
## జిల్లా సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశం




మహబూబ్‌నగర్, జూలై 2 (సమయం ప్రతినిధి): జిల్లా విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాఠశాలల పనితీరుపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును వంద శాతం పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి ఆధార్, బయోమెట్రిక్ వివరాల నవీకరణ పూర్తి చేయాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల వెలుపల ఉన్న విద్యార్థులను వెంటనే తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని, ప్రాథమిక అభ్యాసాభివృద్ధి, ప్రాథమిక అక్షరాస్యత-సంఖ్యాజ్ఞాన కార్యక్రమాలను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని సూచించారు. పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటలలోపు ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు విధానంతో పాటు హాజరు నమోదుపుస్తకంలో కూడా హాజరు నమోదు చేసుకోవాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల వివరాలను వెంటనే ఆమోదించాలని, ప్రత్యామ్నాయ బోధన సమయ పట్టికను ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, సంబంధిత శాఖల అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సముదాయ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏలు సమర్థవంతంగా పనిచేసేలా డివిజన్ అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలి

**- ఎస్ఐఆర్ ఎల్బీనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నాగరాజు గౌడ్**

హైదరాబాద్ : SIR ప్రక్రియలో కాంగ్రెస్ బీఎల్ఏలు భాగస్వామ్యమయ్యేలా డివిజన్ అధ్యక్షులు బాధ్యత తీసుకొని పనిచేయాలని SIR ఎల్బీనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంస్థ వైస్ ఛైర్మన్ కేశం నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. SIR ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వనస్థలిపురం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులతో నాగరాజు గారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. అర్హులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ లు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే వారం రోజులు గడిచిపోయినందున బిఎల్ఓలతో అనుసంధానమై అర్హులందరూ నమోదు ఓటర్ నమోదు చేయించుకునేలా చూడాలన్నారు. కాగా ఇప్పటికీ కొన్ని బూత్ లలో బీఎల్ఓ లు రావడంలేదని పలువురు డివిజన్ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫామ్ -6, ఫామ్ -7 తదితర ఫామ్స్ బీఎల్ఓ లు ఇవ్వటం లేదని ప్రజల నుంచి పిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయాలను కూడా ఈఆర్ఓ, ఏఈఆర్ఓల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు మకుటం సదశివుడు , కుట్ల నర్సింహా యాదవ్, లింగాల కిషోర్ గౌడ్ , వేణుగోపాల్ యాదవ్ , శశిధర్ రెడ్డి , మంజుల రెడ్డి , బుడ్డా సత్యనారాయణ , చెన్నగోని రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరం



### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపు

మహబూబ్‌నగర్, జూలై 2 (సమయం ప్రతినిధి): జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై జిల్లా స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారని, ప్రస్తుతం పూర్తిగా నింపిన ఫారాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బీఎల్ఏల ద్వారా ఓటర్లకు ఫారాలు సక్రమంగా నింపేలా అవగాహన కల్పించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు) లేదా సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు) దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడంలో ఎన్నికల యంత్రాంగానికి అన్ని రాజకీయ పార్టీలు భాగస్వాములై పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వ భూమిపై అక్రమ మ్యుటేషన్లు.. సాగు చేయకుండానే కోట్ల నిధుల దోపిడీ..

**శనివారం లోగా POT రద్దు చేయకుంటే లోకాయుక్త, సమాచార కమిషన్‌ను ఆశ్రయిస్తాం"**

**- జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ హెచ్చరిక**



(సమయం ప్రతినిధి నారాయణపేట) : తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముదుమాల్ దొడ్డి గ్రామంలోని సర్వే నంబర్ 68లో గల సుమారు 36 ఎకరాల నిషేధిత/ప్రభుత్వ భూమిని (Prohibited/Assigned Land) కొందరు అక్రమార్కులు రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా మ్యుటేషన్లు చేయించుకుని, ప్రజాధనాన్ని నిలువునా దోచుకుంటున్న వైనంపై జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ అక్రమార్కులకు మరియు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.

**కళ్ళు మూసుకుపోయాయా? సాగు చేయకుండానే పథకాల నిధుల దోపిడీ!**

కృష్ణ మండల పరిధిలోని సర్వే నంబర్ 68లోని సదరు భూమి క్షేత్రస్థాయిలో అసలు సాగులోనే లేదు. కనీసం దున్నని, పంట పండించని భూమిపై గత కొంతకాలంగా అక్రమంగా రైతుబంధు, పీఎం కిసాన్, రైతు బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులను డ్రా చేస్తూ ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారు. అర్హులైన పేదలకు అందాల్సిన ప్రజాధనాన్ని ఇలా దొడ్డిదారిన దోచుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నారు? ఈ దోపిడీపై నారాయణపేట ఆర్‌డీఓ (=ణూ) ఎల్. రమేష్ స్పందించి తక్షణమే విచారణ జరపాలని కృష్ణ తహసిల్దార్‌ను ఆదేశించినా క్షేత్రస్థాయిలో ఎందుకు జాప్యం జరుగుతోంది?" అని ప్రశ్నించారు.

**మా డిమాండ్లు - ప్రభుత్వానికి హెచ్చరిక**

ఆ నిధులన్నీ వెంటనే రికవరీ చేయాలి, అక్రమంగా రికార్డులు సృష్టించి, సాగు చేయకుండానే పొందిన రైతుబంధు, పీఎం కిసాన్, రైతు బీమా నిధుల మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే సదరు వ్యక్తుల నుండి పైసా పక్కాగా రికవరీ చేయాలన్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి, తప్పుడు పత్రాలతో ప్రజాధనాన్ని కాజేసినందుకు సదరు వ్యక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి. ప్రభుత్వ సొమ్మును అడ్డగోలుగా తినేయవచ్చనే ఇలాంటి ఆలోచన రేపు ఏ సామాన్యుడికి, మరెవరికీ రాకూడదు. ఆ స్థాయిలో చర్యలు ఉండాలన్నారు. పట్టాలు రద్దు చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలి: తెలంగాణ అసైన్డ్ భూముల (బదిలీ నిషేధ) చట్టం - 1977 (POT Act) ప్రకారం ఈ అక్రమ పట్టాలను, మ్యుటేషన్లను తక్షణమే రద్దు చేసి, సదరు 36 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకోవాలి.

**డెడ్‌లైన్ శనివారమే.. లేదంటే హైదరాబాద్‌లో తేల్చుకుంటాం!**

ఈ అక్రమాలపై రాబోయే శనివారం లోగా అధికారులు స్పందించి ౹ూ చట్టం ప్రకారం అక్రమ మ్యుటేషన్లను రద్దు చేయకుంటే.. సోమవారం ఉదయాన్నే తాము హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ (State Information Commission) దగ్గరకు వెళ్తాము. అధికారుల ఉదాసీనతపై, అక్రమాలపై లోకాయుక్త (Lokayukta) లో నేరుగా కేసు వేస్తాము. ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని కాపాడే ఈ ధర్మపోరాటానికి కుల, మత, వర్గ భేదం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలని, మాకు సంపూర్ణంగా సహకరించాలని పిలుపునిస్తున్నామన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 186 OF 2025.**

**BGJT01J-14**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. NARESH KUMAR PERKA & OTHERS
Opponents

To,
1. NARESH KUMAR PERKA, S/o,D/o,W/o, R/o,C/o: POCHAIAH, Age: 65 Years,, 2-3-503, AMBEDKAR NAGAR,SIDDIPET,SIDDIPET, 502103, Ph No: 9440255292.
2. NARSAIAH DEVULAPALLY, S/o,D/o,W/o,R/o, C/o: RAMAIAH, Age: 49, Occ: SGT, Organization: EDUCATION, H.NO.1-47,VILL:SIDDANNAPET, MDL:NANGNOOR,SIDDIPET,, Cell: 9440257205
3. SRINIVAS MOTHE, S/o,D/o,W/o,R/o,C/o: NARSIMLU, Age: 44, Occ: SGT, Organization: EDUCATION, H.NO.19-67/5,KUSHAL NAGAR, SIDDDIPET, SIUDDIPET,, Cell: 9440340310
4. ASHOK DABBET, S/o,D/o,W/o,R/o,C/o: KISTAIAH, Age: 43, Occ: SGT, Organization: EDUCATION, H.NO.10-69,VILL : SIRSINGA-PUR,MDL: KONDAPAK,DIST : SIDDIPET,, Cell: 7013248463.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.5,05,925.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 187 OF 2025.**

**BGJT01J-21**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Vs. Disputant
Mr. SATHYA LAXMI GYNI & OTHERS
Opponents

To,
1. SATHYA LAXMI GYNI, S/o,D/o,W/o,R/o,C/o: RAMULU, Age: 61 Years,, 2- 83,KUKUNOOR-PALLY,KUKUNOORPALLY,SIDDIPET,502301, Ph No: 9000221961.
2. RAMULU GYNI, S/o,D/o,W/o,R/o,C/o: BAL NARSAIAH, Age: 62, Occ: DRIVER, Organization:TSRTC, H.NO:-2-83,KUKNOOR-PALLY,KONDAPAK,SIDDIPET,, Cell: 732829995
3. MADARALI SAYED, S/o,D/o,W/o,R/o,C/o: DASTAGIRI, Age: 55, Occ: CONDUCTTORSG, Organization: TSRTC, H.NO:-5-2,PRAGNA-PUR,GAJWEL,SIDDIPET,502278, Cell: 7382829951
4. SATHYANARAYANA GUNDAM, S/o,D/o,W/o, R/o,C/o: LAXMAIAH, Age: 61, Occ: ADS, Organization: TSRTC, H.NO:-18-61/14,NGOC COLONY,GAJWEL,SIDDIPET,502278, Cell: 7382832178
5. GOPAL MAHANKALI, S/o,D/o,W/o,R/o,C/o: MAHANKALI, Age: 50, Occ: CONDUCTOR, Organization: TSRTC, H.NO:-9-59, HATH NOORA, HATHNOORA,SANGAREDDY,Cell: 9946528201
6. SAIKISHORE THOOM, S/o,D/o,W/o,R/o,C/o: NARSIMHULU, Age: 30, Occ: CONDUCTOR, Organization: TSRTC, H.NO:-1-86,BOBBAIPAL-LY,KONDAPAK,SIDDIPET,, Cell: 8121657824
7. PRATHAP REDDY RAJALINGARI, S/o, D/o,W/o,R/o,C/o: NARSA REDDY, Age: 50, Occ: CONDUCTORS, Organization: TSRTC, H.NO:-5-67,DOMMAT,DOULTABAD,SIDDIPET,, Cell: 9948866980.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.1,43,675.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 171 OF 2025.**

**BGJT01J-32**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. SURESH SOMA & OTHERS
Opponents

To,
1. SURESH SOMA, S/o,D/o,W/o,R/o,C/o: RAMASWAMI, Age: 41 Years,, 5-9,HANUMAN TEMPLE,CHEGUNTA,MEDAK,502255, Ph No: 9959066050.
2. CHANDRAMOULI TUMMA, S/o,D/o,W/o, R/o,C/o: RAMULU, Age: 49, Occ: , Organization: , 8-17/4/A/1,CHEGUNTA,CHEGUNTA,MEDAK,, Cell: 9440451431
3. VIJAY KUMAR KATIKE, S/o,D/o,W/o,R/o,C/o: NAGOJI, Age: 49, Occ: LP GRADE II, Organization: EDUCATION DEPT, 3-52,CHE-GUNTA,CHEGUNTA,MEDAK,, Cell: 9441382238
4. KRISHNA PARSI, S/o,D/o,W/o,R/o,C/o: YADA-GIRI, Age: 47, Occ: , Organization: , 8-6/3/4/E, CHEGUNTA,CHEGUNTA,MEDAK, Cell: 9949519780.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.1,90,189.00/-against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 169 OF 2025.**

**BGJT01J-40**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
**Mr. MAZEED SHAIK & OTHERS**
Opponents

To,
1. MAZEED SHAIK, S/o,D/o,W/o,R/o,C/o: MUS THAK, Age: 41 Years, .,Wadaparthy, Bhavanagiri, Nalgonda,508116, Ph No: 9848867954.
2. ABDUL SIDDIQUE MOHD, S/o,D/o,W/o,R/o, C/o: ABDUL GAFOOR, Age: 50, Occ:A S S I S T A N A T , O r g a n i z a t i o n : S O U T H C E N T R A L R A I L W A Y , 1 - 23,RANGAPUR,BIBI-NAGAR,YADADRI BHONGIR,, Cell: 9948905868
3. JAHANGEER SHAIK, S/o,D/o,W/o,R/o,C/o: HUSSAIN, Age: 47, Occ: DRIVER GRADE II, Organization:TSRTC, 1-77,MANNEVARI PAM PU,BHONGIR,YADADRI BHONGIR,, Cell: 9948481213
4. SHAREEF MOHMMAD, S/o,D/o,W/o,R/o,C/o: MAHABUB, Age: 56, Occ: , Organization: 5-105 /6/A,BIBINAGAR,BIBINAGAR,YADADRI BHON-GIR,, Cell: 9912292789
5. SANTHOSH KUMAR TARAKA, S/o,D/o, W/o, R/o,C/o: VITTAL, Age: 47, Occ: POLICE CON-STABLE, Organization: POLICE DEPT, 5-97, SHANKARAMPET,SHANKARAMPET,MEDAK,, Cell: 8374172100.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.5,07,990.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 170 OF 2025.**

**BGJT01J-47**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. BALAKISHAN CHILUKA & OTHERS
Opponents

To,
1. BALAKISHAN CHILUKA, S/o,D/o,W/o,R/o,C/o: NARSAIAH, Age: 52 Years, 6- 69/2,ANNAPURNA RICEMILL ROAD, GAJ WEL,SIDDIPET,502278, Ph No: 7730967600.
2. KANAKARAJU PEDDAPULLA, S/o,D/o,W/o, R/o,C/o: PENTAIAH, Age: 31, Occ: , Organization: 17-199,SANGUPALLY, GAJWEL, SIDDIPET, 502278, Cell: 9908832120
3. KIRAN KUMAR THIRUMALAGIRI, S/o,D/o, W/o,R/o,C/o: SRINIVAS RAO, Age: 49, Occ: KAMATI, Organization: HOSTEL WELFAR DEPT, 11-24-134,SHANTHI NAGAR,WARGAL,SID-DIPET,, Cell: 7893887427
4. SUPHIYAN MOHAMMAD, S/o,D/o,W/o,R/o, C/o: ABDUL ALEEM, Age: 40, Occ: , Organization: 104,RANGADAMPALLY,SIDDIPET, SID-DIPET,, Cell: 9390378807
5. RAMULU CHILEVERU, S/o,D/o,W/o,R/o,C/o: RANGAIAH, Age: 62, Occ: GANMEN, Organization: PUBLIC SAFTY DEPT, 3-1,PATEL BA ZAR, GAJWEL,SIDDIPET,502278, Cell: 9000930025.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.1,67,277.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

# రైతుల, శ్రమజీవుల హక్కుల కోసం పోరాడాలి

**(సమయం ప్రతినిధి అమరచింత):** అమరచింత మార్క్స్ భవన్ లో సిపిఐ (ఎం-ఎల్ )మాస్ లైన్ పార్టీ రెండో రోజైన గురువారం నాడు జరిగిన జిల్లా స్థాయి క్లాసులో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణ మాట్లాడుతూ దేశంలో గతంలో కాంగ్రెస్, నేడు బిజెపి పరిపాలించిన రైతుల, శ్రమజీవుల హక్కులు హరించబడుతున్నాయి. వాళ్ళ కష్టానికి ఫలితం దక్కట్లేదు అందుకే వాళ్ళ హక్కుల కోసం సమస్త ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల పండించిన పంటకి గిట్టుబాటు ధర చట్టం చెయడం లేదు. ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ మందుల ధరలు విపరీతంగా పెరుగుతున్న వాటిని అరికట్టడం లేదు వీటి ఫలితంగా రైతుల పెట్టుబడి భారం అయిపోయి దేశంలో గిట్టుబాటు కాక రైతులు అనేకమంది చనిపోతున్న బిజెపి ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదన్నారు.




కనీస వేతనాలు చట్టాల్ని అమలు చేయకుండా రోజుకి 170 రూపాయలు సరిపోతుందని బిజెపి సెంట్రల్ గవర్నమెంట్ తీసుకురావడం అంటేనే సమస్త కార్మిక వర్గాన్ని మోసగించడం. 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి ఉన్న హక్కుల్ని కనీస ఇంకా ఉపయోగపడే చట్టాలను రద్దుచేసి పెట్టుబడుదారులకు ధనవంతులకు ఉపయోగపడే కొత్త చట్టాల పేరుతో ముందుకొచ్చిన బిజెపి ప్రభుత్వానికి పాలించే హక్కు లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని పని గంటలు తగ్గించాలని ఢిల్లీ,నోయిడా ప్రాంతంలో వేలాదిమంది ఫ్యాక్టరీ కార్మికులు తిరుగుబాటు చేసిన తీరు కార్మిక వర్గానికి ఆదర్శం అన్నారు. ఇప్పటికైనా పెట్టుబడిదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా భర్తీ చేయని ప్రభుత్వం నిరుద్యోగులు ప్రశ్నిస్తే దేశద్రోహులను ముద్ర వేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి అధికారంకు వచ్చినంక కేంద్రం నిర్వహించే పరీక్షలు 17 పేపర్లు లీకైనవి అయినా నీట్ పేపర్ లీక్ అయితే పదులమంది విద్యార్థులు చనిపోయిన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. మతం పేరుతో దేశ ప్రజల్ని విడగొట్టి ఓట్లు దండుకొని అధికారం చేస్తున్న ప్రభుత్వం సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్లు మైనార్టీ ఓట్లు దళిత ఓట్లు తీయడానికి సిద్ధమైంది ప్రభుత్వం అన్నారు.

అయోధ్య రామాలయంలో భక్తులు సమర్పించిన నిధులని దోచుకుంటే అక్కడ బుల్డోజర్ ప్రభుత్వం ఎందుకు వాళ్ళ ఇండ్ల మీదికి బుల్డోజర్ పంపించలేదని ప్రశ్నించారు. వాళ్ళు హిందువులైనందుకా.

వాళ్ళు కూడా నేరం చేశారనేది నిజం కదా. హిందువులకు ఒక నీతి, మైనార్టీలకు ఒక నీతియా అని ప్రశ్నించారు.

ప్రజలు బిజెపి అనుసరిస్తున్న తప్పుడు విధాల ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

1) అంబేద్కర్- మార్క్సిజం అనే అంశంపై కృష్ణ మాట్లాడారు

2) భారతదేశ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర అనే అంశంపై పి.అరుణ్ కుమార్ మాట్లాడారు

3) పార్టీ కార్యక్రమం-పంత అనే అంశంపై సిహెచ్ రామచందర్ మాట్లాడారు

4) నిర్మాణం పని విధానం అనే అంశంపై ప్రసాద్ మాట్లాడారు

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్, హనుమంతు, సాంబశివుడు, గణేష్, డివిజన్ నాయకులు కే రాజన్న రాజు దేవదనం కొండారెడ్డి మస్లమని వివిధ మండలాలు ప్రేమ రత్నం ,సీతారాం, మారుతి, ఆశన్న, చింతలన్న, కోళ్ల వెంకటన్న,బాలు,కొండన్న, జి వెంకటయ్య, జిలాని, గీతాబాయి, కృష్ణవేణి, రాజ్ కుమార్, రాజు ,నిరంజన్, నరసింహ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు..
# కేంద్ర మంత్రి ఏమన్నారంటే..

మొదటి పేజీ తరువాయి

పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల అధిక ధరలకు కొన్న ముడి చమురునే ప్రస్తుతం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రాసెస్ చేసి దేశీయంగా విక్రయిస్తున్నాయని అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇటీవల ముడిచమురు ధరలు పెరగడంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు జూన్ 30 వరకూ దాదాపు 74 వేల కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్నాయని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్న వైనాన్ని విలేకరులు మంత్రి హర్దీప్ సింగ్ పురీ వద్ద ప్రస్తావించారు. దేశీయంగా ధరలు ఎప్పుడు తగ్గుతాయని ప్రశ్నించారు. మరో రెండు మూడు నెలల పాటు ధరలు ఇలాగే తగ్గితే అప్పటికి ఈ ప్రశ్న సమంజసమైనది అవుతుందని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో పెట్రోల్ ధరలు ఇప్పటికే 20 శాతం మేర పెరిగాయని మంత్రి చెప్పారు. భారత్ పొరుగున ఉన్న దేశాల్లో కూడా ధరలు 35 శాతం వరకూ పెరిగాయని అన్నారు. భారత్‌లో మాత్రం 5.58 శాతం మేరకే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చెప్పారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 183 OF 2025.**

**BGJT01M-10**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. SANTHOSH KUMAR TARAKA & OTHERS
Opponents

To,
1. SANTHOSH KUMAR TARAKA, S/o,D/o,W/o, R/o, C/o: VITTAL, Age: 47 Years,, H No- ,Chinna shankarampet,ChinnaShankarampet,Siddipet,, Ph No: 8374172100.
2. BIKSHAPATHI MANKIDI, S/o,D/o,W/o,R/o, C/o: KONDAIAH, Age: 57, Occ: JML., Organization: TSSPDCL, 2-58,BEGUMPET, RAIPOLE,SIDDIPET,, Cell: 9440139598
3. BHASKAR CHERUKU, S/o,D/o,W/o,R/o,C/o: BALRAJU, Age: 51, Occ: MPHA, Organization: MEDICAL DEPT, 1-91/C,CHOWDARPALLE, DUBBAK,SIDDIPET, Cell: 9542032500
4. MOHAN REDDY SATHUGARI, S/o,D/o,W/o, R/o,C/o: BHUPATHI REDDY, Age: 43, Occ: ALM, Organization: TSSPDCL, 1-72,RAIPOLE, RAIPOLE,SIDDIPET,, Cell: 9441218295
5. MAHIPAL BAJA, S/o,D/o,W/o,R/o,C/o: THIRA-MALAIAH, Age: 43, Occ: POLICE COSTABLE, Organization: POLICE DEPT, 6-45,CHELME-DA,RAMAYAMPET,MEDAK,, Cell: 9912056475.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.15,15,829.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 184 OF 2025.**

**BGJT01M-18**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. JAGANLAL KATIKA & OTHERS
Opponents

To,
1. JAGANLAL KATIKA, S/o,D/o,W/o,R/o,C/o: ANJOJI, Age: 51 Years, 1-81,REDDY PALLY, CHEGUNTA,MEDAK,, Ph No: 8008164119.
2. JYOTHI GOKA, S/o,D/o,W/o,R/o,C/o: NARSA-IAH, Age: 43, Occ: SGT, Organization: EDUCA-TIONAL DEPT, H.NO:-2-81,REDDYPALLY,CHE-GUNTA,MEDAK,, Cell: 9492311977
3. JYOTHSNA SUDAM, S/o,D/o,W/o,R/o,C/o: PENTAIAH, Age: 36, Occ: SGT, Organization: EDUCATIONAL DEPT, H.NO-16-23,LAXMIDE-VIPALLY,SIDDIPET,SIDDIPET,Cell: 9100431835
4. NARESH KUMAR GAJIBINKAR, S/o,D/o,W/o, R/o,C/o: CHANDRAM, Age: 39, Occ: JUNIOR A S S I S T A N T , O r g a n i z a t i o n : S P D C L D E P T , H . N O - 2 - 8 7 , S H E R I P A L L Y BANDARAM,DOULTABAD,SIDDIPET, Cell: 9010972912
5. SRINIVAS KOTHURI, S/o,D/o,W/o,R/o,C/o: RAMULU, Age: 35, Occ: SGT, Organization:EDU-CATIONAL DEPT, H.NO-5-74,THORNAL,SID-DIPET,SIDDIPET,, Cell: 9701404779
6. LINGA GOUD VEERAGONI, S/o,D/o,W/o, R/o,C/o: NARSA GOUD, Age: 48, Occ: POLICE C O N S T A B L E C I V I L , O r g a n i z a t i o n : P O L I C E D E P T , H . N O - 3 -79,REDDY PALLY, CHEGUNTA,MEDAK,, Cell: 7702174593
7. BALAPOCHAIAH VUPPARAPALLY, S/o,D/o, W/o, R/o, C/o: NARSAIAH, Age: 49, Occ: SGT, Organization: EDUCATIONAL DEPT, H.NO-1-68,THIRUMALAPUR,DOULTHABAD,SIDDIPET,, Cell: 9666550054.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.2,12,228.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 185 OF 2025.**

**BGJT01J-14**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. THIRUPATHI REDDY BAGANNAGARI & OTHERS
Opponents

To,
1. THIRUPATHI REDDY BAGANNAGARI, S/o,D/o,W/o,R/o,C/o: VITTAL REDDY, Age: 39 Years,Occ: FORMER Of AGRICULTURE, H.No-1-82/a,Raipole,Doulthabad,Siddipet,502278, Ph No: 9959397949.
2. NAZEER MOHAMMED, S/o,D/o,W/o,R/o,C/o: SHADUL, Age: 30, Occ: ARTISAN GRADE, Organization: ARTISAN GRADE2, H.NO 2-94/1,MUBARASPUR,DOULTHABAD,SIDDIPET,, Cell: 8712303443
3. RAMULU GOUDA, S/o,D/o,W/o,R/o,C/o: ARJAIAH, Age: 61, Occ: ARTISAN GRADE, Organization: ARTISAN GRADE 4, H.NO 1-60,MUBARASPUR,DOULTHABAD,SIDDIPET,, Cell:9177356295
4. VAMSHI KRISHNA REDDY KOTTA, S/o,D/o, W/o,R/o,C/o: VENKAT REDDY, Age: 34, Occ: A R T I S A N G R A D E , O r g a n i z a t i o n : A R T I S A N G R A D E 1 , H . N O 3 - 47,ANAJPUR, DOULTHABAD,SIDDIPET,, Cell: 9032372936
5. SWAMY NEELA, S/o,D/o,W/o,R/o,C/o: ANJA-IAH, Age: 32, Occ: ARTISAN GRADE, Organization: TSSPDCL, H.NO 1-139,ANAJPUR, DOULTHABAD,SIDDIPET,, Cell: 9603525994
6. RAMULU THUPPATHI, S/o,D/o,W/o,R/o,C/o: KOMARAIAH, Age: 34, Occ: ARTISAN GRADE, Organization: ARTISAN GRADE 2, H.NO 6-88,RAYAPOLE,DOULTHABAD,SIDDIPET,, Cell: 9908901477
7.MOHAN REDDY SATHUGARI, S/o,D/o,W/o, R/o,C/o: BHUPATHI REDDY, Age: 43, Occ: LINE MEN, Organization: TSSPDCL, H.NO 1-72,RAYA P O L E , D O U L T H A B A D , S I D D I P E T , C e l l : 9441218295
8. VENKAT REDDY MATTE, S/o,D/o,W/o, R/o,C/o: AGAM REDDY, Age: 41, Occ: SCHOOL ASSISTANT, Organization: EDUCATION DEPARTMENT, H.NO 1-46,GURRALA GONDI,CHINNA KODUR,SIDDIPET,, Cell: 8500859406.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.3,59,163.00/-against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 201 OF 2025.**

**BS2T01M-23**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. THOTAKURA RAMDAS & OTHERS
Opponents

To,
1. THOTAKURA RAMDAS, S/o,D/o,W/o,R/o,C/o: CHANDRA MOULI, Age: 36 Years,, H.No.2-4-1247/5/8,Vidyanagar.Raod No.5 Gandhi Nagar, Hanmakonda,Varangal,......, Ph No: 7013963617.
2. AVINASH NIMMA, S/o,D/o,W/o,R/o,C/o: ANANTHA REDDY, Age: 36, Occ: JR.ASST, Organization: SRI VENKATESHWARA TEM-PLE,RAMANNAPET, 5-51,VIKAS NAGAR, PARKAL,WARANGAL,, Cell: 8885771677
3. ASHOK GUMUDAVELLI, S/o,D/o,W/o,R/o,C/o: VENKATA NARAYANA, Age: 55, Occ: O r g a n i z a t i o n : , 1 2 - 6 - 7 5 , N E A R A N D H R A B A L I K A J U N I O R COLLEGE,RAMAN-NAPET, WARANGAL, Cell: 9849070773
4. NAGESHWAR RAO ADDANKI, S/o,D/o,W/o, R/o,C/o: INDRAIAH, Age: 56, Occ: EXECUTIVE OFFICER GR II, Organization: SRI VENKATESH WARA SWAMY TEMPLE,RAMANNAPE, 2-10-1027/A,ROAD NO.8, HARI PRIYA NAGAR, KARIMNAGAR, KARIMNAGAR, Cell: 9515568880
5. VENKATESHWARLU GUNTIPALLY, S/o,D/o, W/o,R/o,C/o: MALLAIAH, Age: 49, Occ: Organization: , 4-76,NEAR BUS STAND V. MUPPA-RAM,DHARMASAGAR,WARANGAL,, Cell: 9494941001.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.11,96,578.00/- against the Opponents.The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**

**ARB NO. 193 OF 2025.**

**BSPT01G-5**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
Disputant
Vs.
Mr. YADAIAH GYADARI & OTHERS
Opponents

To,
1. YADAIAH GYADARI, S/o,D/o,W/o,R/o,C/o: LAXMAIAH, Age: 58 Years, Ph No:9100015508.
2. ABDUL AZEEM MOHAMMED, S/o,D/o,W/o, R/o, C/o: WAHEED, Age: 49, Occ: FTR, O r g a n i z a t i o n : S O U T H C E N T R A L R A I W A Y , 1 1 - 2 -463,NAMALAGUNDU,CHILKALGUDA,SECUNDERABAD,, Cell: 9652886796
3. MOHINUDDIN KHAJA, S/o,D/o,W/o,R/o,C/o: FATHE MOHAMMED, Age: 62, Occ: FTR, Organization: SOUTH CENTRAL RAI WAY, LALLA GDA, 83,NEAR JAIN MANDIR,ANAND-BAGH,MALKAJGIRI SECUNDERABAD,, Cell: 9392180852
4. KHAJA MOINUDDIN MOHAMMED, S/o,D/o, W/o,R/o,C/o: YAKUB ALI, Age: 57, Occ: Organization:13-183,RAGHAVENDRA COLONY,MED-CHAL,SECUNDREABAD,, Cell:9885907786
5. SUMAN KUMAR MACHERLA, S/o,D/o,W/o, R/o, C/o: KISTAIAH, Age: 38, Occ: , Organization: F.NO.8,G2 PADMAVATHI HOMES, NGOS COLONY MEDCHAL,SECUNDERABAD,, Cell:9666978888
6. VORAKANTI VENKATA LAXMI, S/o,D/o,W/o, R/o, C/o: , Age: 56, Occ: OFFICE SUB ORDINATE, Organization: TS KHADHI, 1-9-617/1/1, ADIKMET,VIDYANAGAR,HYDEARBAD, Cell: 9160041394
7. RAMA RAO DEVAPUJA, S/o,D/o,W/o,R/o,C/o: ANJAIAH, Age: 62, Occ: HEAD MASTER, Organization: TS EDUCATION DEPT, 18-7-614/A/1B,HANUMAN NAGAR,UPPUGUDA CHARMINAR,HYD,, Cell: 9848406654.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.9,73,103.00/- against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**
**ARB NO. 181 OF 2025.**
**BSPT03M-11**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
□Disputant
Vs.
Mr. PRAVEEN KUMAR DARIPALLY & OTHERS
□Opponents

To,
1. PRAVEEN KUMAR DARIPALLY, S/o,D/o,W/o, R/o,C/o: Mallesham, Age: 36 Years,, H.No.4-32, Lingareddy Pally,Siddipet,Siddipet,502103
2. GADILA ASHOK, S/o,D/o,W/o,R/o,C/o: NARAYANA, Age: 42, Occ: DRIVER GR II, Organization: TSRTC, H.NO.2-10,VILL LINGAREDDY PALLY,SIDDIPET,SIDDIPET,, Cell: 9963568554
3. YESURAJU GUVVALA, S/o,D/o,W/o,R/o,C/o: CHANDRAM, Age: 35, Occ: POLICE CONISTABLE, Organization: TS POLICE CONISTABLE, TS POLICE DET, 4-35,THALLAPALLY,DUBBAK,SIDDIPET,, Cell: 9100593632
4. NAGENDRABABU VELDI, S/o,D/o,W/o,R/o, C/o: SATHAIAH, Age: 41, Occ: OFFICE SUBORDINATE, Organization: DCTC NARAYANRAOPET, 7-4-30,BESIDE HANUMAN TEMPLE, SHIVAJI NAGAR,SIDDIPET,, Cell: 9441086108
5. KANAKAIAH KASABOINA, S/o,D/o,W/o,R/o, C/o: MALLAIAH, Age: 45, Occ: , Organization: , 3-82,LINGAREDDYPALLY,SIDDIPET,SIDDIPET,, Cell: 9912376793
6. SRINIVAS DARIPALLY, S/o,D/o,W/o,R/o,C/o: KANAKAIH, Age: 35, Occ: , Organization: , 1-1-150,SANJIVA NAGAR,SIDDIPET,SIDDIPET,, Cell: 9848784797
7. SRINIVAS AVULA, S/o,D/o,W/o,R/o,C/o: MALLAIAH, Age: 42, Occ: , Organization: 4-25,LINGAREDDY PALLY,SIDDIPET,SIDDIPET,, Cell: 9848205024
8. MALLESHAM DARIPALLY, S/o,D/o,W/o,R/o, C/o: CHANDRAIAH, Age: 62, Occ: , Organization: 4-32,LINGAREDDYPALLY,SIDDIPET,SIDDIPET,, Cell: 9676464433
9. SUDHAKAR SAYANNAGARI, S/o,D/o,W/o, R/o, C/o: RANGAIAH, Age: 46, Occ: , Organization: 4-44,LINGAREDDYPALLY,SIDDIPET,SIDDIPET,, Cell: 9989520748.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.12,80,778.00/-against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

సమయం
శుక్రవారం 03 జూలై 2026

# గుడెందొడ్డి రిజర్వాయర్ డిపిఆర్ఓ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

**గూడెందొడ్డి గ్రామానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజర్వాయర్ నిర్మాణం**
**త్వరలోనే జీవో జారీ చేసి నెట్టెంపాడు గుడ్డెందొడ్డి రిజర్వాయర్ పనులను ప్రారంభిస్తాం...**





గద్వాల : గద్వాల నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధరూర్ మండలం పరిధిలో గూడ్డెందొడ్డి రిజర్వాయర్ డిపిఆర్ఓ సర్వేను నిర్మాణం పనులు దక్కించుకున్న కంపెనీ ఇంజనీర్లతో కలిసి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పరిశీలించినట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తాగు, సాగు నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ల సామర్థ్యం పెంపుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో నియోజకవర్గంలో గుడెందొడ్డి, ర్యాలంపాడు, గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. భాగంగానే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గుడెం దొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించడం జరిగిందని వివరించారు. సర్వే దగ్గరకు వచ్చిన గుడెందొడ్డి గ్రామస్తులతో ఎమ్మెల్యే సర్వే అధికారులు మాట్లాడి వారికున్న కొన్ని అనుమానాలను నివృత్తి చేశారు. గూడెందొడ్డి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజర్వాయర్ ఆనకట్ట కట్టడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా దిగువన ఉన్న గ్రామానికి నీటి ఊట రాకుండగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంధాలయంలో మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచ్ రఘు వర్ధన్ రెడ్డి , అధికారులు నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, కురుమన్న, నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక సినిమా కష్టాలే

**సమయం ప్రతినిధి :** గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్.. అప్పట్లో ప్రతిపక్ష నేతలను, విమర్శకులను తీవ్రంగా టార్గెట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును నాటి కస్టడీలో భౌతికంగా హింసించిన కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన ఇప్పటికే గుంటూరు సీసీఎస్ పోలీసుల ముందు విచారణకు కూడా హాజరయ్యారు. ఒకవేళ ఆయన ఏదైనా రాజకీయ పార్టీలో చేరి మైక్ పట్టుకుందామని భావించినా.. ఈ కస్టోడియల్ టార్చర్ కేసుతో పాటు అగ్రిగోల్డ్ బాధితుల రిలీఫ్ ఫండ్స్ దుర్వినియోగానికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ జరుపుతున్న అధికారిక విచారణలు ఆయనకు నిరంతరం చట్టపరమైన చిక్కులను తెచ్చిపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.సునీల్ కుమార్ రాజకీయ భవిష్యత్తుకు కేవలం ప్రభుత్వ పరమైన కేసులే కాకుండా.. క్షేత్రస్థాయిలో సొంత సామాజికవర్గ సీనియర్ లీడర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దళిత అజెండాతో ఆయన నడుపుతున్న అంబేద్కర్ ఇండియా మిషన్ అనే సంస్థ వెనుక ఉన్న అసలు రహస్యాలను దళిత నేతలే బట్టబయలు చేస్తున్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్ - కాంగ్రెస్‌లోకి భారీ ఎత్తున చేరికలు

**(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) :** మహబూబ్ నగర్ నగరంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మహబూబ్ నగర్ నగర పాలక పరిధిలోని బోయపల్లి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు శ్యాం సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్యాం సుందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, శేఖర్ గౌడ్, మధుసూదన్ గౌడ్, పురుషోత్తం రావు లతో పాటు కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్యాంసుందర్ గౌడ్ పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేస్తామని , క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, రాములు యాదవ్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు, తాహేర్, నాయకులు అబ్దుల్ హక్, గోపి నాయక్, జాజి మొగ్గ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.






## అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ లబ్ధిదారుల సంఘ అధ్యక్షులుగా రామలక్ష్మారెడ్డి నియామకం....

**మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షురాలు సౌజన్య రెడ్డి కి ఘన సన్మానం**

అమరచింత : అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులుగా గత 20 సంవత్సరాల నుండి రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో రైతులకు పంటలకు నీరును అందిస్తూ రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన సౌజన్య రెడ్డి రెడ్డి ఆరోగ్య నిమిత్తం పదవి నుండి విరమణ పొందారు. ఈ సందర్భంగా లిఫ్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ సన్మానించారు. సౌజన్య రెడ్డి సేవలను వారి కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో లిఫ్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు ఏ సుధాకర్, కోశాధికారి కావాలి రాజు, కావలి శ్రీనివాసులు, చిన్న రంగన్న, ఆశన్న, నరసింహ, నారాయణ కిష్టన్న తదితరులు ఉన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**
**ARB NO. 180 OF 2025.**
**BSPT04M-16**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
□Disputant
Vs.
Mr. RAVI MANBOL & OTHERS
□Opponents

To,
1. RAVI MANBOL, S/o,D/o,W/o,R/o,C/o: Purnachander Rao, Age: 40 Years,, H.No.15, Sahithya Appartment Geetha Nagar,Malkajgiri,.,, Ph No: 9550083727.
2. SUNITHA MANBOL, S/o,D/o,W/o,R/o,C/o: , Age: 41, Occ: , Organization: , 4-128,P.NO.15, NEAR AYYAPPA SWAMY TEMPLE,GEETHANAGAR,MALKAJGIRI,, Cell: 9550083727
3. RAVI KIRAN BOLLIGORLA, S/o,D/o,W/o,R/o, C/o: VENKATAIH, Age: 39, Occ: , Organization: , 5-5-25/69/15,BALAJI NAGAR, BOLLIGUDEM, BODUPPAL,SECUNDERABAD,, Cell: 8499004500
4. RAKESH GUDIDENA, S/o,D/o,W/o,R/o,C/o: KRISHNA, Age: 42, Occ: INTL SALES ASSOCIATE,Organization: EXCEL SOFT SERVEICES, 5-105,NEAR RAGHAVENDRA THEATRE, KUMMAR BASTHI,MALAKAJGIRI,SECUNDERABAD,, Cell: 7337590375
5. POCHAIAH KANNARAM, S/o,D/o,W/o, R/o,C/o: MALLAIAH, Age: 61, Occ: COOK, Organization:G V T B C H O S T E L , 6 - 2 7 5 / 2 , P R I V I L L A G E E S T A T E S , S I D D I V I N A Y A K A NAGAR,CHENGICHERLA,MEDCHAL,, Cell: 9059605639
6. IQBALPASHA, S/o,D/o,W/o,R/o,C/o: SHAIK HUSSAIN, Age: 61, Occ: SR.TECH, Organization: SOUTH CENTRAL RAIL WAY,SECUNDERABAD, 2-2-72/43/A,TURAB NAGAR, AMBERPET,HYDERABAD,, Cell: 9951454973
7. BALAKRISHNA AMBEPU, S/o,D/o,W/o, R/o,C/o: ANJAIAH, Age: 39, Occ: KHALASI HELPER, O r g a n i z a t i o n : S O U T H C E N T R A L R A I L W A Y , S E C U N D E R A B A D , 2 - 36,CHINNARAVULAPALLY, BIBINAGAR, YASASRI BHONGIR,, Cell: 9052515662
8. RAMADEVI PASUPULETI, S/o,D/o,W/o,R/o, C/o: , Age: 51, Occ: TECH II, Organization: SOUTH CENTRAL RAIL WAY, 30-1609,SURYANAGAR CLONY,SAFILGUDA, SECUNDERABAD,, Cell: 8003415277.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.7,44,238.00/-against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If youfailed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**
**ARB NO. 189 OF 2025.**
**BSPT04M-18**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
□Disputant
Vs.
Mr. SWAPNA GADIPALLY & OTHERS
□Opponents

To,
1. SWAPNA GADIPALLY, S/o,D/o,W/o,R/o,C/o: , Age: 36 Years,, H.NO.9-76,SUBHASH NAGAR, SIDDIPET,SIDDIPET,, Ph No: 9395307555.
2. DEVARUSHI GADDAMEEDI, S/o,D/o,W/o, R/o, C/o: NARAYANA, Age: 44, Occ: S.A MATHS, O r g a n i z a t i o n : T E A C H E R Z P H S C H I N N A K O D U R , 1 1 - 2 - 4 9 , B H A R A T H NAGAR, SIDDIPET, SIDDIPET,, Cell: 9395307555
3. ARPITHA PULGAM, S/o,D/o,W/o,R/o,C/o: NANDA KUMAR, Age: 37, Occ: SGT, Organization:MPPS WATTIPALLY, TS EDUCATION DPET, 7-106,APGVB BANK BUILDING, CHINNAKODUR,SIDDIPET,, Cell: 9393559243
4. NAGARAJU PADAKANTI, S/o,D/o,W/o,R/o, C/o: NARAYANA, Age: 47, Occ: , Organization: , 3-3-75,PATELPURA,SIDDIPET,SIDDIPET,, Cell: 9989099830
5. RAMESHWAR REDDY PANYALA, S/o,D/o,W/o,R/o,C/o: YELLA REDDY, Age: 58, Occ:SCHOOL ASST, Organization: ZPHS CHINNAKODUR,TS EDUCATION DPT, 18-161/3,MIG-14,APHB COLONY,SIDDIPET,SIDDIPET,, Cell: 9494876376
6. VENKATESHAM GOPALAPURAM, S/o,D/o, W/o,R/o, C/o: SUDARSHANAM, Age: 61, Occ: SA, Organization: ZPHS CHINNAKODUR, 7-96,GURRALAGONDI,CHINNAKODUR,SIDDIPET,, Cell: 9441680038.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.1,89,481.00/-against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If youfailed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**
**ARB NO. 191 OF 2025.**
**BSPT06J-32**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
□Disputant
Vs.
Mr. LAXMI ANNAPURAM & OTHERS
□Opponents

To,
1. LAXMI ANNAPURAM, S/o,D/o,W/o,R/o,C/o: , Age: 36 Years,, 19-78,Shivalayam Street, Cheriyal, Siddipet,, Ph No: 9704180536.
2. BALARAJU MEDISHETTI, S/o,D/o,W/o, R/o,C/o: NARSAIAH, Age: 55, Occ: SGT, Organization:TS EDUCATION DEPT,MPPS YADAVANAGAR, 13-71/1,CHERIAL,CHERIAL, SIDDIPET,, Cell:9866897766
3. PRASAD PILLI, S/o,D/o,W/o,R/o,C/o: SUNDARAIAH, Age: 37, Occ: SGT, Organization: TS EDUCATION DEPT,MPPS SHABASHGUDEM, 26-4,KARSHAKANAGAR V. CHERIAL,CHERIAL,SIDDIPET,, Cell: 9550173172
4. BHARATH KUMAR BANDAKINDA, S/o, D/o,W/o, R/o,C/o: SANTOSH KUMAR, Age: 38, Occ: POLICE STATION, Organization: TS POLICE CONSTABLE,THIRUMALAGIRI, 22- 87/A/64,JAWAHAR NAGAR,ECIL,MEDCHAL MLAKAJGIRI,, Cell: 9705100307
5. SANTHOSH KUMAR ANNAPURAM, S/o,D/o,W/o,R/o,C/o: MALLAIAH, Age: 34, Occ: , Organization: , 19-78,SHIVALAYAM STREET, CHERIAL, SIDDIPET,, Cell: 9704180536.

**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.2,12,427.00/- against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST ATSANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR SANGAREDDY DIST AT SANGAREDDY.**
**ARB NO. 176 OF 2025.**
**BSPT06J-38**

Between:
M/s. BHAVITHASRI CHIT FUNDS PVT. LTD
SANGAREDDY DIST AT SANGAREDDY.
□Disputant
Vs.
Mr. PARSHARAMULU DUMBALA & OTHERS
□Opponents

To,
1. PARSHARAMULU DUMBALA, S/o,D/o,W/o, R/o,C/o: MALLAIAH, Age: 43 Years,, H.No.4-88,Vill Nangunur,Mdl Palamakula,Medak, 502375, Ph No: 9618199416 .
2. BHUPATHI NUNE, S/o,D/o,W/o,R/o,C/o: VENKATAIAH, Age: 41, Occ: OFFICE SUBORDINATE, Organization: ZPHS PALAMAKULA, TS EDUCATION,4-69,NANGUNOOR,NANGUNOOR, SIDDIPET,, Cell: 9618199416
3. BUCHAIAH PANGA, S/o,D/o,W/o,R/o,C/o: MALLAIAH, Age: 41, Occ: SGT, Organization: MPPS KASHIREDDYPALLY, 6-96,PALAMAKULA,NANGUNOOR,SIDDIPET, Cell: 9160006996.


**NOTICE**

Please take notice that the above Disputant is filed against you and other for recovery of Rs.3,45,531.00/- against the Opponents. The above ase is posted to 11-04-2026u at 11:30 AM for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator SANGAREDDY DIST AT SANGAREDDY., on the above said date and time, the matter will be heard and decided as per law.

#{ Deputy Registarar of Chit/Arbitrator }#
Date:23-03-2026
SANGAREDDY

**(G BABITHA B.COM LLB)**
Advocate

## తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు హస్నద్దిన్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం





వనపర్తి : విశ్రాంత ఉపాధ్యాయులు,తొలిదశ(1969) ఉద్యమకారుడు పదవి విరమణ అనంతరం బి.ఆర్. ఎస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన హస్నద్దిన్ మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. లండన్ పర్యటన లో ఉండి వారి కుమారుడు జావేద్ తో వీడియో కాల్ మాట్లాడి హస్నద్దిన్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని అనారోగ్యంగా ఉన్న వారు అకస్మాత్తుగా మరణించడం బాధాకరం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం : ప్రభుత్వ విప్





(సమయం ప్రతినిధి మహబూబ్నగర్) : మహబూబ్ నగర్ నగరం, ఎదిర డివిజన్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కల సాకారం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సొంతింటి హామీలు మాటలకే పరిమితమై, పేదల కలలు కలగానే మిగిలిపోయాయని విమర్శించారు. ఉత్తితి హామీలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కలను నిజం చేస్తోందని అన్నారు. నిర్మిస్తున్న ఇళ్లు కేవలం గోడల సముదాయం కాదని, అవి పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని, దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని ఆయన చెప్పారు. ప్రతి పేద కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో గుడిసెలు లేని గ్రామాలు నిర్మిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద ప్రజలకు అండగా నిలిచి వారికి సేవ చేస్తుందని, కావున ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, కార్పొరేటర్ లలిత భానుచందర్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



దేవరకొండ: జూలై 2 (సమయం ప్రతినిధి) : ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన బిఆర్ఎస్వీ సమావేశం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కావటి వెంకటేష్, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ,లింగం,అనిల్,రవి తదితరులు ఉన్నారు.

## పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీ

**బాయ్స్, గర్ల్స్‌కు ఉపాధి అవకాశం**

**ఆకర్షణీయమైన వేతనంతో వెంటనే నియామకాలు**

**- ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు,**



గద్వాల :నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలోని పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు బాయ్స్ గర్ల్స్ కు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెట్రోల్ బంక్ సిబ్బందిగా పనిచేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంప్రదించవచ్చు. ఎంపికైన వారికి నెలకు ఆకర్షణీయమైన వేతనం అందించబడుతుంది. క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్‌లో ఎమ్.టి. సెక్షన్ ఆర్.ఐ. వెంకటేష్ ని సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. ఫోన్ నంబర్: 8712670281 సంప్రదించాలన్నారు.

## మాజీ కౌన్సిలర్ భాశెట్టి కృష్ణ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు



సమయం, అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాలిటీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ భాశెట్టి కృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసంలో అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజును పురస్కరించుకొని భాశెట్టి కృష్ణ ముందుగా కుటుంబ సమేతంగా తిరుమల క్షేత్రాన్ని సందర్శించి, శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల దర్శనం అనంతరం అమీన్‌పూర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.. ఆయనకు బొకేలు అందించి, శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొన్ని ప్రాంతాల్లో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ భాశెట్టి కృష్ణ మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని భావోద్వేగానికి లోనయ్యా ఈ వేడుకల్లో అమీన్‌పూర్ పరిధిలోని పలువురు ముఖ్య నాయకులు, వార్డు ప్రజలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, భాశెట్టి కృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్. ఓటర్ల సవరణ కార్యక్రమంపై. బి ఎల్ ఏ. కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు అవగాహన కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ: జూలై 2 (సమయం ప్రతినిధి) : దేవరకొండ నియోజకవర్గంలోని పీ.ఏ. పల్లి మండలం మరియు గుడిపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు), యూత్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తల కోసం నిర్వహించిన . ఎస్ ఐ ఆర్. ఓటర్ల సవరణ అవగాహన సదస్సు" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లపై ఉందని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి దీూూ పూర్తిస్థాయిలో అవగాహనతో నిర్వహించాలని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పేర్లను నమోదు చేయడంతో పాటు, తప్పుగా తొలగించిన లేదా పొరపాట్లు ఉన్న ఓట్లను వెంటనే సవరించాలని కోరారు. ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, పౌరునికి ఓటు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును తప్పకుండా నమోదు చేయించి కాపాడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎస్ ఐ ఆర్. ప్రక్రియలో బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ .బి ఎల్ ఏ .లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పరిశీలిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎస్ ఐ ఆర్ . కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అదే స్ఫూర్తితో దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి బూతును స్వయంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటును కాపాడేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు తెలిపారు. ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం లేదా విద్యాభ్యాసం కోసం వలస వెళ్లిన దేవరకొండ నియోజకవర్గ ఓటర్ల వివరాలను కూడా గుర్తించి, వారి ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బి ఎల్ ఎ .లు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం. ఎస్ ఐ ఆర్. కార్యక్రమానికి సంబంధించిన నమోదు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై బి ఎల్ ఏ .లు, బూత్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలకు ఎమ్మెల్యే సమగ్ర అవగాహన కల్పించి, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మరియు . బి ఎల్ ఏ .లు అత్యంత వేగంగా . ఎస్ ఐ ఆర్. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు, వారిని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు వేదికపై ఘనంగా సన్మానించి అభినందించారు. చివరగా, దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి బూతులో యూత్ కాంగ్రెస్ నాయకులు, చదువుకున్న యువత, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రతి ఓటును కాపాడడంతో పాటు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.ఏ. పల్లి, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బి ఎల్ ఎ.లు, బూత్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలి



దేవరకొండ: జూలై 2 (సమయం ప్రతినిధి) : జీవో నెంబర్ 9 ను రద్దు చేయాలి లేకపోతే యుద్ధమే సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహం ముందు ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే జీవో నెంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొచ్చిందని వెంటనే రద్దు చేయాలని జీవో నెంబర్ 9 పత్రులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన కానుంచి 400000 కోట్ల రూపాయలు అప్పు చేసిందని, విలువైన భూములు అమ్మితే 20 వేల కోట్ల రూపాయలు జమ చేసిందని, ఇటీవల రిజర్వ్ బ్యాంక్ వద్ద 21000 కోట్ల అప్పుగా తీసుకుని మొత్తం బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి మాత్రమే ఎందుకంటే బడా కాంట్రాక్టర్ల నుంచి పర్సంటేజీలు కమిషన్లు వస్తాయి. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తే కమిషన్లు రావు అందులో కుట్ర భాగంగానే నేరుగా కళాశాలలకు కాకుండా విద్యార్థులకు అకౌంట్లోకిస్తామని చెప్పి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు ఇవ్వకుండా ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, తక్షణమే జీవో నెంబర్ 9 ను రద్దు చేస్తూ పెండింగ్ స్కాలర్షిప్లు ఇవ్వాలి లేని సమక్షంలో పెద్ద ఎత్తున ఆనందోళన కార్యక్రమాలు చేసి సాధించుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, డాక్టర్ భాషా చౌహాన్, కానుగుల చంద్రశేఖర్, భీమగోని శివ గౌడ్, ఉన్న బిక్షమయ్య, నటన సుధాకర్, శివ, బొమ్మ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్ పరిధిలో భారీగా పట్టుబడిన గంజాయి

సమయం, అమీన్‌పూర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు జరుపుతున్న నిఘాలో భాగంగా భారీ మొత్తంలో ఎండిన గంజాయి పట్టుబడింది. విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ కుత్బుల్లాపూర్, అమీన్‌పూర్ పోలీసులు ఉమ్మడిగా నిర్వహించిన మెరుపు ఆపరేషన్‌లో ఒడిశా నుండి హైదరాబాద్‌కు తరలిస్తున్న సుమారు రూ. 17 లక్షల విలువైన 34.50 కిలోల ఎండిన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉదయం అందిన పక్కా సమాచారం ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని మల్కంగిరి నుండి మహేంద్రా బొలెరో పికప్ వాహనం (నెం. OD 30 A 7774) లో ఎండిన గంజాయి అక్రమంగా హైదరాబాద్‌కు రవాణా అవుతున్నట్లు పోలీసులకు తెలిసింది. దీంతో అమీన్‌పూర్ పోలీసులతో కలిసి ఎస్ఓటీ అధికారులు ఔటర్ రింగ్ రోడ్ సుల్తాన్‌పూర్ ఎగ్జిట్-4 వద్ద ఉదయం 8.00 గంటల నుండి 8.45 గంటల వరకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన సదరు బొలెరో వాహనాన్ని ఆపి సోదా చేయగా, వాహనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరలలో దాచిపెట్టిన 17 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, ప్రధాన సూత్రధారి పరారీలో ఉన్నాడు. ఏ1 సుఖ్‌దేవ్, మల్కంగిరి జిల్లా, ఒడిశా (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు), ఏ2 సుమిత్ బిపారి (25), హార్వెస్టర్ డ్రైవర్, భువన్‌పాలి, మల్కంగిరి జిల్లా, ఒడిశా, ఏ3 బాబుల్ మండల్ (29), బొలెరో పికప్ డ్రైవర్, నలగుంటి, మల్కంగిరి జిల్లా, ఒడిశా ఉన్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు ఒడిశా నుండి హైదరాబాద్‌లోని స్మోకర్లకు, డ్రగ్స్ వినియోగదారులకు ఈ గంజాయిని సరఫరా చేసేందుకు తీసుకువస్తున్నట్లు అంగీకరించారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సుఖ్‌దేవ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నిందితుల నుంచి 34.50 కిలోల ఎండిన గంజాయి (విలువ రూ. 17 లక్షలు), మహేంద్రా బొలెరో పికప్ వాహనం (OD 30 A 7774), 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**పోలీస్ సిబ్బందికి సీపీ అభినందనలు..**

ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చాకలి శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ పి. శోభన్ కుమార్, ఏడీసీపీలు ఉదయ్ కుమార్ రెడ్డి, ఎ. విశ్వప్రసాద్, ఆర్‌సీ పురమ్ ఏసీపీ చౌదరి వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో.. అమీన్‌పూర్ ఎస్‌హెచ్‌ఓ పి. నరేష్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ ఆర్. శ్యామ్‌సుందర్ రెడ్డి, ఎస్ఓటీ ఎస్ఐ కె. రాజేష్, అమీన్‌పూర్ ఎస్ఐ టి. విజయ్ రావు మరియు సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై అమీన్‌పూర్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ పరిధిలో 10 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి నిందితులను జైలుకు పంపడం జరిగిందని అధికారులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు గానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని అమీన్‌పూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.




జగపతిబాబు, లయ జంటగా నటించిన చిత్రం 'వదలా'. ఇందులో హృతికా శ్రీనివాస్ ఓ కీలక పాత్రను పోషించారు. కిశోర్ నాయుడు చిరుమామిళ్ళ, తమ్మారెడ్డి భరద్వాజ నిర్మించిన ఈ సినిమాను ఆకెళ్ళ వి కృష్ణ డైరెక్ట్ చేశారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఈ నెల 17న విడుదల కాబోతోంది. యోగి తన భార్యను అమితంగా ప్రేమించే భర్త. ఆమెనే తన ప్రపంచంగా భావిస్తాడు. ఆమె కూడా అతనిపై అపారమైన ప్రేమతో, వారి బంధాన్ని ఎవరూ చెడగొట్టకూడదని కోరుకుంటుంది. అయితే, కుటుంబానికి దగ్గరగా ఉండే ఒక యువతి రాకతో వారి ప్రపంచం తలక్రిందులు అవుతుంది. యోగిపై ఆమెకు ఏర్పడే భావోద్వేగం క్రమంగా వ్యామోహంగా మారి, అతని ప్రేమను పొందడానికి ఆమె ఎలాంటి హద్దులనైనా దాటడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ ముగ్గురి జీవితాలు ఆ యువతి ఆగమనంతో ఎలాంటి మలుపులు తిరిగాయన్నదే 'వదలా' చిత్రం. ఈ అంశాన్ని బేస్ చేసుకుని రూపుదిద్దుకున్న చిత్రమే 'వదలా'. 'ఓల్డ్ మాన్ – యంగ్ గర్ల్' కాన్సెప్ట్ తో రూపుదిద్దుకున్న ఈ సినిమా తప్పకుండా ఘన విజయాన్ని సాధిస్తుందనే విశ్వాసాన్ని జగపతిబాబు వ్యక్తం చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, 'హృతిక ఈ సినిమాలో భయపెట్టేసింది. లయ అద్భుతంగా నటించింది. డైరెక్టర్ వంశీ సినిమాను చాలా చక్కగా తీశాడు. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు. వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబుతో మరోసారి కలిసి నటించడం ఆనందంగా ఉందని లయ తెలిపారు.




తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. అంతర్జాతీయ వేదికపై మరో అరుదైన చరిత్ర సృష్టించారు. ఫ్రాన్స్‌లోని ప్రతిష్ఠాత్మక 'లూమియర్ మ్యూజియం'లో మన జక్కన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. యావత్ భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వంతో తలెత్తుకునే సంఘటన చోటు చేసుకుంది. రాజమౌళి మార్క్ విజువల్ వండర్స్ అయిన 'ఈగ', 'ఆర్.ఆర్.ఆర్.' సినిమాలు హౌస్‌ఫుల్ ప్రదర్శనలతో దూసుకుపోయిన అదే లూమియర్ థియేటర్‌లో ఆయనకు గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ డైరెక్టర్ థియరీ ఫ్రేమో స్వయంగా రాజమౌళిని స్టేజ్ పైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అయితే అసలైన సర్ ప్రైజ్ ఆ తర్వాతే రివీల్ అయింది. మార్టిన్ స్కోర్సెసీ, క్వెంటిన్ టరంటినో వంటి వరల్డ్ క్లాస్ లెజెండరీ డైరెక్టర్ల నేమ్ బోర్డ్స్ ఉండే ప్రతిష్ఠాత్మక 'ముర్ దే సినియాస్ట్స్' వాల్ వద్దకు రాజమౌళిని తీసుకెళ్లారు. అక్కడ రెడ్ క్లాత్‌తో కప్పి ఉన్న ఫలకాన్ని ఓపెన్ చేయగానే.. ప్రపంచ సినిమా దిగ్గజాల పక్కన రాజమౌళి పేరు సగర్వంగా మెరిసిపోయింది. ఈ అద్భుత క్షణాన్ని చూసి రాజమౌళి ఎమోషనల్ అయ్యారు. ఇది తన లైఫ్ టైమ్ మెమరీ అని, ఈ గౌరవాన్ని ఎప్పటికీ మరువలేనని సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక తెలుగు డైరెక్టర్‌కు దక్కిన గౌరవం కాదు.. యావత్ భారతీయ సినిమా ఖ్యాతిని గ్లోబల్ లెవెల్‌లో మరోస్థాయికి తీసుకెళ్లిన చారిత్రాత్మక ఘట్టం.




మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' . 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ విజువల్ వండర్‌లో చిరు సరసన త్రిష కథానాయికగా నటిస్తోంది. ఎప్పటి నుంచో నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ కారణంగా కొంత జాప్యానికి గురైనప్పటికీ.. ఇప్పుడు సరికొత్తగా ముస్తాబవుతోంది. తాజా ఫిలిం నగర్ టాక్ ప్రకారం.. ఈ మెగా ప్రాజెక్ట్‌ను ఈ ఏడాది దసరా కానుకగా అక్టోబర్ 16న విడుదల చేయడానికి మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారట. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఆగస్ట్ చివరి నాటికి ఫైనల్ కాపీ సిద్ధం కానుందని సమాచారం.

గతంలో వచ్చిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'అంజి' సినిమాల తర్వాత చిరంజీవి మళ్లీ తన ఫేవరెట్ జానర్‌ని టచ్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రానికి సంబంధించిన విజువల్ ఎఫెక్ట్స్ అవుట్‌పుట్ ఇప్పుడు చాలా సంతృప్తికరంగా వచ్చిందని, దీని వెనుక టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ పర్యవేక్షణ బాగా ఉపయోగపడిందని ఇండస్ట్రీ టాక్. ఇక ఆస్కార్ విన్నర్ ఎమ్ ఎమ్ కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన పాటలు కంపోజ్ చేయగా.. ఒక ప్రత్యేక గీతాన్ని భీమ్స్ సిసిరోలియో, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతలను గౌర హరి పంచుకున్నట్లు తెలుస్తోంది.

అయితే, దసరా బరిలో మెగాస్టార్ ఒంటరిగా రావడం లేదు. కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ తన బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'జైలర్ 2' తో గట్టి పోటీ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ మోస్ట్ అవేటెడ్ మూవీని అక్టోబర్ 15న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ సినిమాలో మొదట క్యామియో రోల్స్ కోసం బాలకృష్ణ, షారుఖ్ ఖాన్ లని సంప్రదించగా వారు నో చెప్పడంతో కొంతకాలం షూట్ పెండింగ్‌లో పడింది. కానీ, చివరికి బాలీవుడ్ హ్యాండ్సమ్ హంక్ హృతిక్ రోషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రీసెంట్‌గా చెన్నైలో ఓ భారీ ఎపిసోడ్‌ని పూర్తి చేశారు. ఈ కాంబినేషన్ సీన్స్ సినిమాకే మేజర్ హైలైట్‌గా నిలుస్తాయని టాక్

## Cinema




నటసింహ బాలకృష్ణ కెరీర్ లో మరపురాని సంవత్సరం 1986. ఆ యేడాది వరుసగా ఆరు హిట్స్ చూశారు బాలయ్య. ఈ రికార్డ్ ఈ నాటికీ చెక్కుచెదరకుండా ఉంది. ఆ హిట్స్ లో మూడోది 'అనసూయమ్మగారి అల్లుడు'. ఈ మూవీ నలభై ఏళ్ళు పూర్తి చేసుకుంది. అప్పట్లో 'అనసూయమ్మగారి అల్లుడు' చేసిన అల్లరిని గుర్తు చేసుకుందాం. నటసింహ బాలకృష్ణ– డైరెక్టర్ ఎ.కోదండరామిరెడ్డి కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'అనసూయమ్మగారి అల్లుడు'. రామకృష్ణా సినీస్టూడియోస్ పతాకంపై నందమూరి హరికృష్ణ ఈ చిత్రాన్ని నిర్మించారు. 1986 జూలై 2వ తేదీన విడుదలయిన 'అనసూయమ్మగారి అల్లుడు' చిత్రం ఘనవిజయం సాధించింది. పరుచూరి బ్రదర్స్ రచనతో రూపొందిన ఈ చిత్రంలోని కథ అత్త, అల్లుడు మధ్య సరదాగా సాగుతుంది. టెక్కు చూపిన భామకు ఓ కిక్కు ఇచ్చిన హీరో ఆమె తన అత్త కూతురు అని తెలుసుకుంటాడు. ఆ పై అత్తకు తమ కుటుంబానికి దూరం ఎలా పెరిగిందో ఆరా తీస్తాడు. అత్తను ఆటపటిస్తూ అల్లుడు చేసే అల్లరి వినోదం పంచుతుంది. తమ కుటుంబాలు విడిపోవడానికి కారకులైన వారి భరతం పడతాడు అల్లుడు. కథ సుఖాంతమవుతుంది. ఇందులో బాలయ్య అత్తగా శారద, ఆయన జోడీగా భానుప్రియ నటించారు.

రజతోత్సవం చూసిన చిత్రం!

'అనసూయమ్మగారి అల్లుడు' చిత్రకథలో ఎక్కడా కొత్తదనం కనిపించక పోయినా, అల్లుడుగా బాలయ్య, అత్తగా శారద నటన జనాన్ని కట్టిపడేసింది. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతం సమకూర్చారు. వేటూరి పాటలు రాశారు. ఈ సినిమాకు బాలయ్య నాలుగో అన్నయ్య మోహన్ కృష్ణ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. ఇందులో జగ్గయ్య, రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, రమాప్రభ, అన్నపూర్ణ, చలపతిరావు, రామ్ జీ తదితరులు నటించారు. ఈ చిత్రం అనేక కేంద్రాలలో శతదినోత్సవం చూసింది. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాల్లో రజతోత్సవం జరుపుకుంది. 'అనసూయమ్మగారి అల్లుడు'కు ముందు వచ్చిన 'ముద్దుల క్రిష్ణయ్య'లోనూ అత్తను ఆటపట్టించే అల్లుడిగానే కనిపిస్తారు బాలయ్య. అయితే ఆ సినిమాకు, ఈ మూవీకి మధ్య ఎంతో వైవిధ్యం ప్రదర్శిస్తూ బాలయ్య నటన సాగింది. ఇప్పటికీ శారద, బాలయ్య అత్తాఅల్లుళ్ళుగా మెప్పించిన వైనాన్ని జనం గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఆ తరువాత ఎ.కోదండరామిరెడ్డి దర్శకత్వంలోనే బాలయ్య, శారద మరోమారు అల్లుడు– అత్తగా నటించిన 'నారీ నారీ నడుమ మురారి' కూడా ఘనవిజయం సాధించడం విశేషం.




పాన్–ఇండియా నిర్మాణ సంస్థగా వరుస సినిమాలతో దూసుకెళుతోన్న 'మైత్రీ మూవీ మేకర్స్' .. కేవలం తెలుగు పరిశ్రమకే పరిమితం కాకుండా ఇతర భాషల్లోనూ భారీ ప్రాజెక్ట్స్‌ను నిర్మిస్తోంది. ఈ క్రమంలో ఈ సంస్థ నాల్గవ తమిళ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ అతనికి కూడా నాల్గవ చిత్రం కావడం విశేషం. పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకుడు. ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను జరుపుకుని అధికారికంగా ప్రారంభమైంది.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085